ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిసి, తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానపత్రిక అందజేశారు.
- కాప్రా

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



ఉప్పల్, జనవరి 31 : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు, పలువురు ఉప్పల్ నాయకులు కలిశారు. ఉప్పల్ డివిజన్‌లో పార్టీ బలోపేతం చేయడం, బాధ్యతయుత పదవులు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన ప్రణాళికలను వివరించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేయడంతోపాటు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు.

శామీర్‌పేట : ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా నిబద్ధతతో పని చేయాలని అప్పుడే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్‌గా ఐదేండ్లు పూర్తి అయిన సందర్భంగా కారంగుల రాజేశ్వర్‌రావును బీఆర్ఎస్ భవన్‌లో శుక్రవారం సన్మానించారు. చేసే పనిపై నిబద్ధత, ప్రజలపై అంకితభావంతో పని చేయాలన్నారు. ప్రజల ఆశీస్సులు పాలకులపై ఉంటాయన్నారు. కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

కాప్రా చెరువు నాలాను పరిరక్షించాలి

కాప్రా చెరువు నాలాను అభివృద్ధి చేయాలని కోరుతూ మారుతినగర్ బ్రిడ్జ్ వద్ద ఆందోళన చేపట్టిన కాలనీ వాసులు

కాప్రా / చర్లపల్లి, జనవరి 31 : కాప్రా చెరువు నాలాను పరిరక్షించాలని, కబ్జాలకు గురవుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతికాలనీ నాలా బ్రిడ్జి వద్ద కాలనీవాసులతో కలిసి ఆందోళన చేపట్టారు. పద్మారెడ్డి మాట్లాడుతూ.. నాలా వెంబడి ఉన్న కాలనీల చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాలో వేయడంతో సగానికి పైగా నాలా కూచించుకు పోయిందని తెలిపారు. నాలాలను అభివృద్ధి చేస్తామని పేర్కొంటున్న అధికారులు చర్యలు తీసుకోక పోవడం గమనార్హమని, నాగారం చెరువు వరకు ప్రవహించే నాలాకు అనుకొని ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి నాలాను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, కుశువజ్జుల విద్యాసాగర్, కనకయ్య, శ్రీనివాస్‌నాయక్, పలుగుల రమణ, లంక దాసరి సుధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అనాథలకు సేవ.. అభినందనీయం



ఎల్లంపేటలోని స్నేహ చారిటబుల్ ట్రస్ట్‌లో పిల్లలకు అందిస్తున్న సేవలను పరిశీలిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మేడ్చల్ రూరల్, జనవరి 31: అనాథ పిల్లలను చేరదీసి వారికి సేవచేయడం అభినందనీయమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మేడ్చల్ మండలం ఎల్లంపేటలోని స్నేహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహుళ వైకల్య పిల్లల నివాసాన్ని శుక్రవారం కమిషన్ చైర్మన్ సందర్శించారు.

సొంత పిల్లలను చూడటమే గగనమైన ఈ రోజుల్లో అనాథ పిల్లలను చేరదీసి వారి బాగోగులు చూడటం హర్షించదగిన విషయం అన్నారు. ట్రస్ట్ చేస్తున్న సేవ మానవ సేవయే మాధవ సేవ అనే నినాదానికి నిదర్శంగా ఉందని తెలిపారు. ట్రస్టుకు మరిన్ని వసతులు కల్పించేందుకు ఎంపీ ఈటల రాజేందర్‌తో చర్చించి నిధులు వచ్చే విధంగా చూస్తానన్నారు. పిల్లలకు అవసరమగు పరికరాలు సమకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి కూడా విషయాన్ని తీసుకెళ్లే విధంగా చొరవ తీసుకుంటానని తెలిపారు.

అనాథ పిల్లలకు సేవ చేస్తున్న వారికి పాదాభివందనమని, ఇక ముందు కూడా ఇంకా చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిషన్ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, శంకర్, రాంబాబు నాయక్, దుబ్బాక బీఆర్ఎస్ నాయకుడు సంగం ప్రభాకర్, ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ శైలజ, డీటీ సునీల్, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, ట్రస్ట్ డైరెక్టర్ జోసఫ్ పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం

మేడ్చల్ : నూతనంగా ప్రారంభించిన 11కేవీ ఫీడర్‌తో కేఎల్ఆర్ వెంఛర్ ఫేజ్ 1, 2, 3 విద్యుత్ సమస్యలు తీరుతాయని మేడ్చల్ డీఈ జాన్ అన్నారు. కిష్టాపూర్ 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం నూతనంగా 11 కేవీ కేఎల్ఆర్ ఫీడర్‌ను ప్రారంభించారు. ఈ ఫీడర్ ప్రారంభంతో కేఎల్ఆర్ వెంఛర్‌లోని అన్ని గృహాలకు అంతరాయం, లో వోల్టేజీ సమస్యలు తీరుతాయన్నారు. ఎన్జీవోఎస్ కాలనీ ఫీడర్‌పైన భారం తగ్గి, సరఫరా మెరుగు పడుతుందని చెప్పారు. ఏడీఈలు రాజ మల్లేశ్, అరుణ, ఏఈలు రాంబాబు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నియమాలు పాటించించాలి

ఘట్‌కేసర్ : రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో జరిగింది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయటం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉత్తమ డ్రైవర్లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

పోచారం : పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్‌ను కేటీఆర్ సన్మానించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కేటీఆర్ రెడ్యానాయక్‌ను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

మేడ్చల్ కలెక్టరేట్ : బీఆర్ఎస్ నాయకుడు, దమ్మాయిగూడ మాజీ కౌన్సిలర్ వసుపతి రమేశ్ గౌడ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. తెలంగాణ భవన్‌లో మున్సిపల్ చైర్మన్ల సన్మాన కార్యక్రమం అనంతరం కేటీఆర్‌ను రమేశ్ గౌడ్ శాలువతో సన్మానించారు.

మేడ్చల్ : ఐదేండ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్ రెడ్డి దంపతులను శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో సన్మానించారు.

ఇంగ్లిష్ చాలెంజ్ పరీక్షలో.. నగర విద్యార్థి ప్రతిభ

కీసర, జనవరి 31: నాగారం మున్సిపాల్టీ పరిధి రాంపల్లిదాయరలోని ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థి జాతీయ స్థాయి ఇంగ్లిష్ చాలెంజ్ పరీక్షలో ప్రతిభ కనబరిచి తొలిస్థానంలో నిలిచాడు. సదరు పాఠశాలలో వ తరగతి అభ్యసిస్తున్న శ్రీధార్థ్ ఆద్వాయ్ ఆరిష్ వెంగలపూడి విద్యార్థి '' ట్రయిన్‌ఫీడ్ ఎం ఐ ఛాంప్స్'' వారు నిర్వహించిన ఆల్ ఇండియా ఇంగ్లిష్ ఛాలెంజ్ ఎగ్జామ్‌లో జాతీయస్థాయిలో తొలి ర్యాంక్ సాధించాడు. విద్యార్థికి పాఠశాల యాజమాన్యం ల్యాప్‌టాప్, సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. పాఠశాల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ ఎ. దినకర్‌బాబు విద్యార్థిని అభినందించాడు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ

నేరేడ్‌మెట్, జనవరి 31: గౌతంనగర్ డివిజన్‌కు చెందిన బాధిత కుటుంబానికి శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి ఎల్వోసీ ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

పోచారం మున్సిపాలిటీ అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రమేశ్

పోచారం, జనవరి 31 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ జి.రమేశ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం రాష్ట్ర స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ ప్రసంగ పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభ ఒలింపియాడ్ పోటీల్లో బయటపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీఈఓ కె.సత్యనారాయణ, వి.శ్రీనివాస్ రావు, కోర్ టీం సభ్యులు శ్రీనివాసరావు, డాక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, కె.సంపత్, లక్ష్మణ్, కుమారస్వామి, రవికుమార్, కృష్ణారెడ్డి, వినయ్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు మెరిట్ సర్టిఫికెట్, జ్ఞాపికలు, పతకాలు,నగదు బహుమతులను అందజేశారు.

డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

ఉప్పల్ : ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులకు శుక్రవారం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. అన్నిరంగాల్లో విద్యార్థులు రాణించేలా ప్రోత్సాహకాలు అందించాలని ప్రిన్సిపాల్ అన్నారు. నూతన ఆలోచనలు, ఆవిష్కరణలతో యువత ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.రవిప్రసాద్, ప్రతినిధులు వంశీకృష్ణ, కన్వీనర్ డా.సీహెచ్.సత్యనారాయణ, డా.ఎన్.రాజశ్రీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్ : విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ విజయపురి కాలనీ, సరస్వతికాలనీ ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, ఉప్పల్ భగాయత్, ఆరెంజ్ ఓతాలేన్, సాయిబాబా కాలనీ, సరస్వతికాలనీ, సూర్య నగర్, ఆర్టీఏ ఆఫీస్ లేన్, నాగోల్ మెట్రోస్టేషన్ లేన్, ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. 11 కేవీ ఫీడర్ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీ, విజయపురి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, సాయినగర్ కాలనీ, హనుమసాయినగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

కీసర : రాంపల్లిదాయర సబ్‌స్టేషన్ కరీంగూడ 11కేవీ ఫీడర్ మరమ్మతుల వలన నేడు విద్యుత్ కోత విధిస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు. 11కేవీ కరీంగూడ ఫీడర్ పరిధిలో ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 2 నుంచి 3గంటల వరకు జాఫర్‌గూడ, తుర్కదాయర, బాలవికాస్, దాయర అగ్రికల్చర్ ప్రాంతాల్లో 11కేవీ వర్ధన ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓల్డ్ కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్ ఉండదు.

గుర్రపుడెక్కను యాంత్రిక పద్ధతిలో తొలగించాలి

నాచారం చెరువును పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ఉప్పల్, జనవరి 31 : చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను కార్మికులతో తీయించడం సరికాదని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.ఎన్.బోస్ అన్నారు. నాచారంలోని ఎర్రకుంట చెరువును సీపీఐ బృందం శుక్రవారం పర్యటించింది. ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు తెలుసుకొని, గుర్రపుడెక్కను యాంత్రిక పద్ధతిలో తొలగించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు, కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్, సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృపాకర్, మురళి పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బి.వెంకయ్య

రాంపల్లిదాయరలో పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న మండల తహసీల్దార్ అశోక్‌కుమార్

శామీర్‌పేట, జనవరి 31 : రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బి.వెంకటయ్య అన్నారు. తూంకుంట మున్సిపల్ దేవరయాంజాల్‌లో మేడ్చల్ జిల్లా పౌరహక్కుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, సహపంక్తి భోజనం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ.. చదువు ముఖ్యమైందని, చదువుతోనే జ్ఞానం వస్తుందన్నారు. చదువు, కులం, అంటరానితనం వంటి వివక్షతలు చూపినట్లైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. చిన్న విషయాలకు అట్రాసిటీ కేసుకు వెళ్లరాదని, కేసు నమోదు చేసిన తర్వాత డబ్బులు, బెదిరింపులకు తలొగ్గ వద్దని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో సాక్ష్యం చెప్పడానికి వచ్చిన వారు కోర్టులో చెప్పడానికి రాకపోవడంతో తప్పుద్రోవ పట్టించడం, కేసులను ఇబ్బందులు పాలు చేయడం అవుతుందన్నారు. దేవరయాంజాల్ వీకర్‌సెక్షన్ కాలనీల్లో సమస్యలపై ప్రజలు, కాలనీ వాసులు ఎస్సీ, ఎస్టీ కమిషన్, సంబంధిత అధికారులకు వినతులు చేశారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్‌లో రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి వినోద్‌కుమార్, డీసీపీ కోటి రెడ్డి, ఏసీపీ రాములు, కౌన్సిలర్లు యాదమ్మ నర్సింగ్‌రావు, నర్సింగ్‌రావుగౌడ్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లా కమిటీ సభ్యులు ధన్‌రాజ్‌నాయక్, బిట్ల వెంకటేశ్వర్లు, చైల్డ్ వెల్ఫేర్ జిల్లా సభ్యులు, తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్.రామ్మోహన్, మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి, మాజీ ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, ఆర్ఐ రాఘవ, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

కీసర, జనవరి 31 : ఎస్సీ, ఎస్టీల సమస్యలను పిటీషన్ రూపంలో ఇస్తే పరిష్కరిస్తామని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. రాంపల్లిదాయరలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కీసర సీఐ వెంకటయ్య, తహసీల్దార్ అశోక్‌కుమార్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. తహసీల్దార్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగపరంగా ప్రభుత్వాలు వసతి, సదుపాయాలు కల్పిస్తుందని, చదువులు కోసం సహకరిస్తుందన్నారు. కుల వివక్షత చూపిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కీసర ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, రాంపల్లిదాయర మాజీ సర్పంచ్ గంగి మల్లేశ్ పాల్గొన్నారు.

అందరి మన్ననలను పొందిన అశోక్ కుమార్

బోడుప్పల్, జనవరి 31 : విధినిర్వహణనే కర్తవ్యంగా పని చేస్తూ తోటి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసి అందరి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి అధికారి అశోక్ కుమార్ అని ఆర్టీసీ గ్రేటర్ జోన్ డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో సూపరిండెంట్(ఫైనాన్స్)గా విధులు నిర్వహిస్తు పదవీ విరమణ పొందిన సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్ దంపతులను గజమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ లు తిరుపతమ్మ, బీనా, అకౌంట్స్ ఆఫీసర్లు, కే ఎల్ ఎన్ రెడ్డి, జీయా ఉద్దిన్, సూపర్ వైజర్లు నర్సిరెడ్డి, యాదయ్య, సత్తయ్య, స్వరూప రాణి, వెంకటయ్య, అక్బర్ ఉద్యోగులు ఆర్ కృష్ణారావు, శ్రీశైలం, వెంకటయ్య, నిరంజని, శ్యామల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

ఉప్పల్ : భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా పద్మశాలి కులబాంధవుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఉప్పల్‌లోని కొమ్మిడి కిష్టారెడ్డి గార్డెన్స్‌లో స మావేశం ఉంటుందని, సమావేశానికి కులబాంధవులు హాజరుకావాలని కోరారు.

మహిళలు సంస్థల వ్యవస్థాపకులుగా ఎదగాలి

దమ్మాయిగూడ రాజీవ గృహ కల్ప కాలనీలో ఎంఎస్‌ంఈ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 31 : మహిళలు వ్యవస్థాపకులుగా ఎదగాలని ఎంఎస్ఎంఈ డీఎఫ్‌వో అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్, డీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఎంఎస్ఎంఈల ద్వారా అవకాశం కల్పిస్తుందని, చిన్న, మధ్య తరహార పరిశ్రమలు పెట్టుకోవడానికి ఆర్థిక సహకారం చేస్తామని తెలిపారు. ఎంఎస్ఎంఈ కల్పించే రుణ సౌకర్యం, వ్యాపార ఆలోచనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్, అభయ అధ్యక్షురాలు ధీరం ఉష, కార్యదర్శి సుచిత్ర రెడ్డి, సహ కార్యదర్శి అలివేణి, పీఆర్ డైరెక్టర్ భాను, 100 మంది మహిళలు పాల్గొన్నారు.

హ్యాకథాన్‌తో అద్భుత పరిష్కారాలు

కార్యక్రమ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సీఎంఆర్ సెట్ డైరెక్టర్ వీఏ నారాయణ

మేడ్చల్, జనవరి 31 : హ్యాకథాన్‌లతో అద్భుత పరిష్కారాలు లభిస్తున్నాయని సీఎంఆర్ సెట్ డైరెక్టర్ వీఏ నారాయణ, ప్రిన్సిపాల్ శేషుకుమార్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో శుక్రవారం 36 గంటల హ్యాకథాన్ సీఎంఆర్ హ్యాకథాన్ ఫెస్ట్ 2.0ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థి బృందాలు ఏకధాటిగా 36, 42 గంటల పాటు ఏకాగ్రతతో శ్రమించి, పరిష్కారాలు కనుగొంటున్నారని తెలిపారు. 25 ఏండ్ల కిందటనే విదేశాల్లో ఇలాంటివి ప్రారంభమైనప్పటికీ దేశంలో ఐదారేండ్లుగా ఊపందుకున్నాయని తెలిపారు. కళాశాలలో గతేడాది కూడా నిర్వహించామని, ఈసారి మంచి స్పందన వచ్చిందన్నారు. 20 రాష్ట్రాల నుంచి 1500 టీంలు దరఖాస్తు చేసుకున్నాయని,110 టీంలను హ్యాకథాన్‌లో పాల్గొనడానికి ఎంపిక చేశామని చెప్పారు. 110 టీంలకు సంబంధించి, 550 మంది పాల్గొంటున్నారని తెలిపారు. పరిశ్రమల నుంచి ఐదుగురు, విద్యాసంస్థల నుంచి ఐదుగురు న్యాయనిర్ణేతలుగా నిర్ణయించామని చెప్పారు. విజేత జట్లకు గుర్తింపు పత్రాలతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి కింద రూ.1.5 లక్షల నగదును కూడా అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కో – ఆర్డినేటర్‌గా సీర్ హెచ్‌వోడీ సురేశ్ రాం వ్యవహరించారు.

సమస్యల పరిష్కారంపై చర్చిస్తున్న విద్యార్థులు